
# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :105 EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 19 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 105 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 19 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


### కొత్త వేరియంట్‌ను గుర్తించిన
## అమెరికా వ్యాధి నియంత్రణ కేంద్రం
**ఈ వేరియంట్‌కు బీఏ.2.86 (ఃo.2.86)గా నామకరణం**


న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు




గత మూడేళ్లుగా ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా వైరస్ మహమ్మారి ప్రస్తుతం అదుపులోనే ఉంది. భారత్ లో రోజూవారి కొత్త కేసుల్లో పెరుగుదల లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చు

మిగతా 3లో...

## చంద్రుడిపై లాండింగ్‌కు పోటీపడుతున్న భారత్ రష్యా
### వెలుతురు ఆధారంగా ల్యాండింగ్



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

చంద్రయాన్-3, లూనా-25 మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొన్నది. ఈ రెండింటిలో ఏది ముందు చంద్రుడిపై ల్యాండ్ అవుతుందనే అంశం సర్వత్రా ఆసక్తిగా మారింది. చంద్రయాన్-3 ఆగస్టు 23న ల్యాండ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇస్రో ప్రకటించింది. అయితే రష్యా అంతరిక్ష కేంద్రం మాత్రం లూనా-25 ల్యాండింగ్‌పై ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

**వెలుతురు ఆధారంగా ల్యాండింగ్**

చంద్రుడిపై ల్యాండింగ్‌కు వెలుతురు ఎంతో ముఖ్యం. చంద్రుడి ఉపరితలంపై ఆగస్టు 23న పగలు మొదలవుతుంది. ఇస్రో అదే రోజు

మిగతా 2లో...

## తెలంగాణపై .. బీజేపీ ఫోకస్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మరి కొద్ది నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాలపై బీజేపీ అధిష్టానం ఫోకస్ పెంచింది. ఈ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం. అభ్యర్థుల ఎంపికకు పరిగణనలోనికి తీసుకోవాలసిన అంశాలపై బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కీలక భేటిని నిర్వహించింది. ప్రధాని మోడీ, అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో కమిటీ సమావేశ మైంది. ఈ సమావేశం సుదీర్ఘంగా కొనసాగింది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో అనుసరించాల్సిన విధానాలపై ప్రధానంగా చర్చించారు. ఎన్నికలు జరగనున్న తెలంగాణతో పాటు మిగతా రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితిపై అగ్రనేతలు తీశారు. రాష్ట్రాల్లో పరిస్థితులపై వచ్చిన సమాచారం ఆధారం గా పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక

మిగతా 2 లో...

## 24న మొదటి జాబితా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల లిస్ట్ పై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. ఇదిగో జాబితా .. అదిగో జాబితా అని ఊరిస్తున్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఆషాఢం ముగియడంతో ఇప్పుడు మరోసారి అభ్యర్థుల జాబితా ప్రకటన అంశం తెరపైకి వచ్చింది. ముహుర్తాలకు కేసీఆర్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. అందుకే శ్రావణమాసంలో శుక్రవారం రోజున ఎన్నికలకు తొలి అడుగుగా మొదటి జాబితాను ప్రకటించాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. గతంలో అసెంబ్లీని రద్దు చేసిన రోజునే అభ్యర్థుల్ని కూడా కేసీఆర్ ప్రకటించారు. కానీ ఈ సారి మాత్రం రాష్ట్ర రాజకీయాలు, నిర్ణయాలు, ప్రకటనలు అన్నీ కేటీఆర్ చేతుల మీదుగా నిర్వహిస్తారని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆ జాబితాను విడుదల చేస్తారు. కేటీఆర్ గురువారం అమెరికాకు వెళ్లాల్సి ఉన్నా వాయిదా పడింది. కుమారుడిని గ్రాడ్యుయేషన్ కోర్సులో చేర్పించడానికి ఫ్యామిలీతో కలిసి వెళ్లాలనుకున్నారు. కానీ ఫస్ట్ లిస్టును రిలీజ్ చేయాలని నిర్ణయించడంతో వాయిదా వేసినట్లుగా భావిస్తున్నారు. ఫస్ట్ లిస్టును ఈనెల 18న విడుదల చేయడంలో ఏదేని పరిస్థితుల్లో చివరి

మిగతా 2 లో...

## రాగల రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాగల రెండు రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు

మిగతా 2లో...

## మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మైనారిటీ సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా వున్నదని, రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి తన్నీరు హరీశ్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలన, తెలంగాణలో హిందూ ముస్లిం ఐక్యతను పటిష్టం చేస్తూ, గంగా జమునా తహజీబ్ ను కాపాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సెక్యులర్ వైఖరి తెలంగాణలో మత సామరస్యాన్ని చాటిచెబుతున్నదన్నారు. టిఎస్ఐడిసీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నేత మహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం మంత్రి తన్నీరు హరీశ్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిలో.. జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ మొయిస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్బర్, మాజీ కౌన్సిలర్ ఫక్రుద్దీన్, వీరితోపాటు వివిధ పార్టీలకు చెందిన 200 మంది ముస్లిం మైనారిటీ నేతలకు మంత్రి తన్నీరు హరీశ్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరోత్తం, నామ రవికిరణ్, బాసిత్, షాకి వస్తాద్, తాజుద్దీన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు..ఈ

మిగతా 2లో...

## షర్మిలను అడ్డుకున్న పోలీసులు




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి తలపెట్టిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం పర్యటన రద్దయింది. శుక్రవారం నాడు జగదేవ్ పూర్ మండలం, తీగుల్ గ్రామంలో పర్యటించాల్సి వుంది. అయితే , ఉదయం 9 గంటలకు లోటస్ పాండ్ నివాసం నుంచి బయలు దేరటానికి బయటకు వచ్చిన షర్మిలను పోలీసులు

మిగతా 2లో...

## టీపీసీసీలో ఎస్సీ చిచ్చు రేపిన రేవంత్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పార్టీలో మరోసారి తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఇప్పటికే ఎస్సీల మద్దతు కోసం మందకృష్ణని గాంధీ భవన్ పిలిచి నాలుక కరుచుకున్నట్లయిందట. ఎస్సీల మద్దతేమో గాని గాంధీ భవన్ మీడియా హాల్‌లో మందకృష్ణ కాంగ్రెస్ పై విమర్శలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. గతంలో ఎస్సి వర్గీకరణ చేస్తాంటే మద్దతు ఇచ్చామని, 10 ఏళ్ళు అధికారంలో ఉండి బిల్లు పెట్టకపోగా ఇప్పుడు 9 ఏళ్ళు ప్రతిపక్షంలో ఉండి అధికార పార్టీపై ఒత్తి చేయాలకపోగా మోసం చేశాయని మందకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. దీంతో మందకృష్ణని పిలిచి తిట్టించుకున్నట్లయిందని గాంధీ భవన్‌లో

మిగతా 2లో...

## రాష్ట్రంలో కుటుంబ ఆధిపత్యం పెత్తనం
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




ఖమ్మం- ప్రభాత సూర్యుడు

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే పార్టీ బీజేపీనే.. తెలంగాణ ప్రజలు ఈ సారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమం లో ఖమ్మం జిల్లా ప్రజల పోరాటం మరువలేనిది ఆ విషయం మనందరికి తెలుసు. ఉద్యమంలో కేసీఆర్ చేసిన దీక్ష ను బట్టబయలు చేసింది ఖమ్మం ప్రజలే. ఖమ్మం జిల్లాలో రానున్న రోజుల్లో అనేక మార్పులు జరిగే అవకాశం ఉంది. ఇక్కడ ఉన్న కమ్యూనిస్టు పార్టీలు.. ఒకసారి కాంగ్రెస్తో ఇంకోసారి వేరే పార్టీతో కలిసి అస్తిత్వం కోసం పాకులాడుతున్నాయి. ఇప్పుడు బీఆర్ఎస్తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నం చేస్తున్నాయి. చట్టసభల్లో అడుగు పెట్టాలంటే ఏదో ఒక పార్టీతో కలవాల్సిన అవకాశవాద రాజకీయాలు వాళ్లవి. ఎవరిపైన పోరాటం చేయాలో.. వాళ్లపై చేయకుండా..వ్యక్తిగత లబ్ధి కోసం రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాస్తున్నాయి. తెలంగాణలో అధికార పార్టీ విచక్షణా రహితంగా ఫిరాయింపులకు ప్రోత్స హిస్తున్నది. చివరకు

మిగతా 2లో...

## 21న అమరావతికి బండి సంజయ్



విజయవాడ - ప్రభాత సూర్యుడు

ఆంధ్రప్రదేశ్ బీజేపీకి సేవలు అందించేందుకు తెలంగాణ సీనియర్ నేత బండి సంజయ్ సిద్ధమయ్యారు. జగన్ ప్రభుత్వంపై అమీ తుమీకి బీజేపీ సిద్ధమైంది. ఈ నెల 21న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో బండి సంజయ్ అమరావతికి రానున్నారు. ఆయన సేవలను

మిగతా 2లో...

## చంద్రుడిపై లాండింగ్‌కు పోటిపడుతున్న భారత్ రష్యా

(మొదటిపేజీ తరువాయి)
ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నది. కానీ రష్యా మాత్రం ఆగస్టు 21-23 మధ్య ఏ రోజు అనేది స్పష్టంగా చెప్పడం లేదు. వెలుతురును దృష్టిలో ఉంచుకొని చూస్తే రెండూ స్వల్ప సమయం తేడాతో ల్యాండ్ అయ్యే సూచనలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

**బరువే చంద్రయాన్‌కు ప్రతికూలం**

చంద్రయాన్-3 సుమారు 40 రోజుల ప్రయాణం తర్వాత చంద్రుడిపై కాలు మోపనున్నది. కానీ లూనా-25 మాత్రం 11 రోజుల వ్యవధిలోనే చంద్రుడ్ని చేరుకునే అవకాశం ఉన్నది. సామర్థ్యంలో ఉన్న తేడానే దీనికి కారణంగా తెలుస్తున్నది. తక్కువ బరువు, అధిక ఇంధన సామర్థ్యం ఉన్న కారణంగా లూనా-25 వేగంగా చంద్రుడిని చేరుకుంటున్నదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 3900 కిలోలు ఉండటం కూడా చంద్రయాన్-3కి ప్రతికూలంగా మారింది. లూనా-25 బరువు కేవలం 1750 కిలోలు. చంద్రుడిపైకి చేరుకున్న తర్వాత చంద్రయాన్-3కి సంబంధించిన రోవర్ 14 రోజులు పరిశోధనలు జరపనుండగా, లూనా-25 మాత్రం ఏడాది పాటు పని చేయనున్నది.

### రాగల రెండు రోజులు

## భారీ వర్షాలు కురిసే అవకాశం

(మొదటిపేజీ తరువాయి)
వర్షాలు చాలా ప్రాంతాల్లో కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది.జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశాలున్నాయని హెచ్చరించింది. శనివారం నుంచి ఆదివారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే భారీ వర్షాలు, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## రాష్ట్రంలో కుటుంబ ఆధిపత్యం పెత్తనం

(మొదటిపేజీ తరువాయి)
కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే ఉంటే.. ఆయనతో రాజీనామా చేయించకుండా పార్టీలో చేర్చుకున్నది. దీనిపై కమ్యూనిస్టు పార్టీ క్యాడర్.. పార్టీ పెద్దలను నిలదీయాలి. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈరోజు రాష్ట్రంలో ఒక కుటుంబ పాలన, పెత్తనం, ఆధిపత్యం ఉన్నది. ఒక కుటుంబ అహంకారం రాష్ట్రాన్ని పాలిస్తున్నది. దీన్ని ఖమ్మం ప్రజలు అర్థం చేసుకోవాలి. కేసీఆర్ గద్దె దిగడం ఒక్కటే కాదు.. మౌలిక మార్పులు రావాలని అన్నారు.
బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటే. అనేక సార్లు అవి పొత్తు పెట్టుకున్నాయి. రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే. ఇటీవల రాష్ట్రపతి ఎన్నికలు జరిగితే.. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్కు మద్దతు ఇచ్చింది. ఇటీవల బీఆర్ఎస్ మంత్రి మాట్లాడుతూ.. మేము కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తామని అన్నాడు. ఇది పగటికలే అయినప్పటికీ.. కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్ష కూటమితో వాళ్లు కలుస్తారనేది అర్థం అవుతున్నది.
కేంద్ర ప్రభుత్వం దేశంలో 4 కోట్ల ఇండ్లు కట్టిన ప్రధాని, మరో 2 కోట్ల ఇండ్లు కట్టాలని నిర్ణయించింది.
కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. కేంద్రం నిధులు ఇస్తామన్నా పేదలకు ఇండ్లు కట్టడం లేదు. 9 ఏండ్లుగా ఇండ్లు ఇస్తామని నాన్చి, ఇప్పుడు కట్టిన కొన్ని ఇండ్లను వారి పార్టీ లీడర్లకు ఇస్తున్నదని అన్నారు. అబద్ధాలు, అవినీతికి, మోసాలకు కేరాఫ్ అడ్రస్ కల్వకుంట్ల కుటుంబం. విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురై, కళావిహీనంగా మారాయి. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వమే ఎవరి సాయం లేకుండా నిర్మాణం చేస్తుందని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. దాన్ని ఎందుకు కట్టలేదని ప్రశ్నిస్తున్నా? నేను పుట్టిందే దీని కోసం.. నేను చేయబోయే ప్రకటన వింటే అడ్డం పడిపోతరని కేసీఆర్ గతంలో అన్నారు. ఎరువులు ఉచితంగా ఇస్తామన్నారు. ఇవ్వలేదని అన్నారు.
జిల్లాల్లో శాసనసభ్యులు, మంత్రులు.. తెలంగాణ సంపదను దోచుకుంటున్నారు. భూములు కనిపిస్తే దోచుకోవడం కొనసాగుతున్నది. పోలీసు అధికారులను తమ కనుసైగల్లో పనిచేసేలా ఒత్తిడి చేయడం.. అన్ని మాఫియాలను ప్రోత్సహించం ఒక భయంకరమైన వాతావరణం నడుస్తున్నది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో పుట్టిన ఇక్కడి నాయకుడికి ఈరోజు వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారో ప్రజలు ఆలోచించాలి. ఇక్కడి మంత్రి బీజేపీ కార్యకర్తలను అణచివేతకు గురిచేస్తున్నాడు. ఎంతటి బలవంతులైనా, ఎన్నివేల కోట్లు ఉన్నా.. ప్రజలు కూకటి వేళ్లతో పెకిలించి వేస్తారన్న విషయం గుర్తంచుకోవాలని అన్నారు. ప్రజలు అన్ని చూస్తున్నారు.. వచ్చే ఎన్నికల్లో వారు సరైన బుద్ధి చెప్తారని ముగించారు.

# తెలంగాణపై బీజేపీ ఫోకస్

(మొదటిపేజీ తరువాయి)
ఎన్నికలకు ముందు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఎన్నికలను బీజేపీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచార బాధ్యత లను ఎక్కువగా జాతీయ నాయకత్వమే తీసుకుని వ్యూహాత్మకంగా ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒక్క మధ్యప్రదేశ్ వినహా మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో లేదు. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో.. ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు అనుసరించాల్సిన వ్యహంపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. మధ్యప్రదేశ్ లో అధికారం నిలుపుకోవడంతోపాటు గతంలో అధికారంలో ఉన్న చత్తీస్ గఢ్, రాజస్థాన్ లో ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గడ్ లలో హోరాహోరీగా ప్రత్యర్థి పార్టీలతో తలపడాల్సి రావొచ్చని సమావేశంలో నేతలు అన్నట్లు సమాచారం. ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరిగినట్లు తెలిసింది. ఎన్నికల బరిలో దింపాల్సిన అభ్యర్థులను ముందే గుర్తించి ప్రకటిస్తే తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారం తోపాటు వ్యూహాత్మకంగా వ్యవహరించడానికి తగినంత సమయం ఉంటుందని అన్నట్టు సమాచారం.సమయం దొరుకుతుం దని సమావేశం అభిప్రా య పడితే ప్రత్యర్థి పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత బీజేపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని కమిటీ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ పరిస్థితిపై కమిటీ ఆరా తీసినట్లు తెలిసింది. తెలంగాణ లో పాతుకు పోయిన బీఆర్ ఎస్.. జోష్ తెచ్చుకుని..పరుగులు పెడుతున్న కాంగ్రెస్.. ల నడుమ.. బీజేపీ ..అధికార పీఠం ఎక్కుతోందా.. ప్రత్యర్థులను ఢీ కొట్టే దమ్ము ఉందా..? కాలమే సమాధానం చెబుతోంది. న్నికలు జరగనున్న రాష్ట్రాల్లో బీజేపీ బలంగా ఉన్న ప్రాంతాల్లో అభ్యర్థులను ముందుగానే రిలీజ్ చేయాలని ప్రధాని మోదీ ఆదేశించినట్టుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.
రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఇంకా ప్రకటించక ముందే బీజేపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి అందరినీ ఆశ్యర్యంలో ముంచెత్తింది. గతంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థుల జాబితాలను ప్రకటించేవారు. ఈ సారి ముందుగానే కార్యాచరణలోకి వచచేశారు. బీజేపీ తన తొలి జాబితాలో ఛత్తీస్‌గఢ్‌కు 21 మంది అభ్యర్థులను ప్రకటించగా.. ఇందులో ఐదుగురు మహిళలున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఐదుగురు మహిళలు సహా 39 మంది అభ్యర్థులను కూడా బీజేపీ తన తొలి జబితాని ప్రకటించింది.వచ్చే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి కీలకం. పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో పార్టీ ఎన్నికల సన్నాహాలను బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమీక్షించిన తర్వాత ఈఅభ్యర్థుల ప్రకటన వెలువడింది. ప్రకటన వెలువడింది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు. పార్టీ ముఖ్య నేతలు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికలకు గ్రౌండ్ వర్క్ చేయడానికి పార్టీకి తగినంత సమయం ఉండేలా, అభ్యర్థుల మొదటి జాబితాను త్వరగా ప్రకటించాలని ప్రధాని మోడీ బీజేపీ అగ్ర నాయకులను సూచించడంతో అభ్యర్థుల్ని ఖరారు చేసినట్లుగా తెలు?సతోంది. 230 మంది సభ్యుల మధ్యప్రదేశ్ అసెంబ్లీకి, 90 మంది సభ్యుల ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి వచ్చేనెలలో ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లలోనూ అభ్యర్థుల ఎంపికైప బీజేపీ ఎన్నికల కమిటీ సమీక్షించినప్పటికీ ఆయా రాష్ట్రాల్లో తొలి జాబితా విడుదలకు మరికొంత సమయం తీసుకోవాలని అనుకున్నారు. తెలంగాణలో తొలి జాబితా ఇప్పటికే సిద్ధమయింది. అయితే.. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీకూడా అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశం ఉండటంతో.. ఎదురు చూడాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఇతర పార్టీల నుంచి బలమైన నేతలు వస్తే చేర్చుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు.

## 24న మొదటి జాబితా

(మొదటిపేజీ తరువాయి)
నిమిషంలో సవరణలు, మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చి వాయిదా పడాల్సిన అవసరం ఏర్పడితే ఈనెల 24న ఆ కార్యక్రమం ఉండొచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆ కార్యక్రమం పూర్తయిన తర్వాతనే కేటీఆర్ అమెరికాకు వెళ్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తొలి జాబితాను విడుదల చేయడంలో కేసీఆర్ లక్కీ నెంబర్‌గా ఉండే ‘6’కు తగ్గట్లుగా ఉంటుందని చెబుతున్నారు. అందులో భాగంగానే తొలి జాబితాలో అభ్యర్థుల సంఖ్య 66 లేదా 87 లేదా 96 లేదా 105 చొప్పున ఉండొచ్చని సమాచారం. ఇప్పటికే ఏయే నియోజకవర్గాల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలన్నది దాదాపుగా కొలిక్కి వచ్చింది. వివాదం లేని స్థానాలన్నీ ఫస్ట్ లిస్టులో చోటుచేసుకుంటాయి? వారం పది రోజుల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు తొలి జాబితా రెడీ అయిపోయిందనే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఓ జాబితా కూడా తెగ వైరల్ అవుతుంది. ఇప్పటికే 80 మందికి పైగా అభ్యర్థులతో కూడిన జాబితాను త్వరలోనే ప్రకటించి..ప్రత్యర్థులకు సవాల్ విసిరేలా కేసీఆర్ ఇప్పటికే ఆయన కసరత్తులు చేస్తున్నారు. ముహూర్తాలు, వాస్తు గట్టిగా నమ్మే కేసీఆర్ శ్రావణ మాసం ప్రారంభంలో ఆ జాబితాను విడుదల చేసే అవకాశా లున్నట్లు తెలుస్తుంది.
ఈ లిస్ట్ లో సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీ చేసే స్థానాలు కూడా ఉన్నాయి. చాలా వరకు సిట్టింగులకు అవకాశం కల్పించగా..కొన్ని చోట్ల కొత్త వారికి కూడా ఛాన్స్ ఇవ్వబోతున్నారని టాక్ నడుస్తోంది. ఇప్పుడు మొత్తం 78 మంది అభ్యర్థుల పేర్లతో ఉన్న లిస్ట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే అదంతా ఫేక్ అని.. అసలు ఎన్ని సీట్లలో అభ్యర్థుల్ని ఖరారు చేస్తారో తెలియదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

## షర్మిలను అడ్డుకున్న పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)
అడ్డుకున్నారు. దళిత బందు పథకంలో అక్రమాలు జరిగాయని ఇటీవల తీగుల్ గ్రామంలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లోటస్ పాండ్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. పోలీసులతో వైఎస్ షర్మిల వాగ్వాదానికి దిగారు. తన పర్యటనకు అనుమతి ఇవ్వనందుకు నిరసనగా పోలీసులకు హారతి పట్టారు. సిఎం కేసీఆర్ తీరుకు నిరసన గా సాయంత్రం 5 గంటల వరకు నిరసన దీక్ష చేపట్టారు.

## 21న అమరావతికి బండి సంజయ్

(మొదటిపేజీ తరువాయి)
ఏపీలో మరింత వాడుకోవాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించింది. ఏపీలో ఓటరు నమోదు ప్రక్రియను బండి సంజయ్ సమీక్షించనున్నారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి హోదాలో బండి సంజయ్‌కు తెలంగాణ తోపాటు ఏపీ , మహారాష్ట్ర , గోవా , ఒడిషా ఐదు రాష్ట్రాల పార్టీ తరపున ఓటర్ల జాబితా పరిశీలన బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. బండి సంజయ్‌ను తెలంగాణ అధ్యక్షుడిగా మార్చిన తర్వాత బీజేపీ అధిష్టానం ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించింది. ఏపీ ఇంఛార్జిగా ఉన్న సునీల్ దేవ్‌ధర్‌ను జాతీయ కార్యవర్గం నుంచి తొలగించారు. దీంతో ఆయనకు ఏపీ వ్యవహారాల కో ఇంచార్జ్ పదవి కూడా పోయినట్లయింది. ఇదే సమయంలో కేరళకు చెందిన కేంద్ర మంత్రి మురళీధరన్ 2018 నుంచి ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా ఉంటూనే ఇన్‌ఛార్జ్‌గా చురుగ్గానే వ్యవహరించేవారు. కొంత కాలంగా మూడు నెలలకొకసారి కూడా ఏపీకి రావడంలేదు. ఏడాదిన్నరగా ఏపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించమని పార్టీ హైకమాండ్‌ను మురళీధరన్ కోరుతున్నారని సమాచారం. బీజేపీలో గత ఎన్నికల తరువాత చేరిన కొందరి నేతల తీరు..రాష్ట్ర పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో ఆయన తప్పుకోవాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రాల్లో ఇన్‌ఛార్జ్‌లను సహ ఇన్‌ఛార్జ్‌లని మార్చడానికి బీజేపీ అధిష్టానం కసరత్తులు చేస్తోంది. . అందులో భాగంగా బండి సంజయ్ ను నియమించే అవకాశాలు ఉన్నట్లు బీజేపీ ముఖ్య నేతలు అంచనా వేస్తున్నారు.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ దూకుడుతో పార్టీకి మైలేజ్ వచ్చింది. ఏపీ బీజేపీలోనూ సంజయ్ కు ఆదరణ ఉంది. ఇదే సమయంలో పొత్తు రాజకీయం.. ఎన్నికల సమయం కావటంతో ఏపీ బాధ్యతలు అప్పగించటం ద్వారా అటు తెలంగాణ.. ఇటు ఏపీలోనూ బండి సంజయ్ నియామకం పార్టీకి మేలు చేస్తుందని బీజేపీ హైకమాండ్ లెక్కలు వేసుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ముందుగా ఆయన ఓటర్ల జాబితా అంశం పరిశీలనకు ఏపీకి వస్తూండటంతో.. తర్వాత పరిస్థితిని బట్టి ఇంచార్జ్ గా ప్రకటిచే అవకాశం ఉంది.

## టీపీసీసీలో ఎస్సీ చిచ్చు రేపిన రేవంత్

(మొదటిపేజీ తరువాయి)
గుసగుసలు వినిపిస్తున్నాయి. మందకృష్ణ అక్కడితో ఆగకపోగా తాము వినతిపత్రం ఇస్తే ఎలాంటి హామీ ఇవ్వకపోగా అవమానపరిచే విధంగా రేవంత్ మాట్లాడారంటు మందకృష్ణ వ్యాఖ్యలు చేశారు.ఇక ఇది మరువకముందే తమ ప్రభుత్వం వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామంటూ రేవంత్ చేసినా వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తారు.. ఎస్టీ వర్గీకరణ ఎవరు అడిగారని ఎస్టీ వర్గీకరణ తేనే తుట్ట ని రేవంత్ కదిపారని మండిపడుతున్నారు. ఎస్టీలో దాదాపు 30 కి పైగా కులాలు ఉండగా మెజారిటీ లంబాడా తెగకి చెందిన వారు ఉన్నారు. రేవంత్ ఎస్టీ వర్గీకరణ చేస్తామని చెప్పడ్డం వల్ల లంబాడాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ వ్యాఖ్యల వల్ల లంబాడలు అధికంగా ఉండే 40 నియోజకవర్గాల పై తీవ్ర ప్రభావం చూపుతుందని రేవంత్ వ్యాఖ్యలు లంబాడాలను కాంగ్రెస్ కి దూరం చేసే ప్రయత్నం అని మండిపడుతున్నారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం దశబ్దాలుగా పెండింగ్‌లో ఉండగా అదే ఎటు తేల్చుకోలేక తలలు పట్టుకుంటుంటే.. మద్దతు కోసం అంటూ మందకృష్ణని గాంధీ భవన్‌కి పిలిచి డ్యామేజ్ చేసుకోగా.. ఇప్పుడు అసలు చర్చే లేని ఎస్టీ వర్గీకరణ అంశాన్ని తేర మీదకి తేవడంతో వివాదం ముదురుతుంది. కాంగ్రెస్ మెజారిటీ సీట్లు గెలిచే ఎస్సి, ఎస్టీ నియోజకవర్గల్లో రేవంత్ మాటలు ప్రతికులంగా మారే అవకాశం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఎస్టీ వర్గీకరణ కి సంబందించిన వ్యాఖ్యల పై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే ని కలిసి పిర్యాదు చేయాలనీ తెలంగాణ కాంగ్రెస్ ఎస్టీ నేతలు ఆలోచిస్తున్నారట.

## మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట

(మొదటిపేజీ తరువాయి)
సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. మైనారిటీల సంక్షేమం కోసం దేశంలోని ఏ రాష్ట్రమూ తెలంగాణ స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయలేదని వివరించారు. ముస్లిం మైనార్టీల సంఖ్య కోటిన్నర జనాభా ఉన్న మహారాష్ట్రలో బడ్జెట్ లో 674 కోట్లు కేటాయిస్తే, 50 లక్షలు ఉన్న తెలంగాణలో 2,200 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత వీరి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పదివేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం 204 పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందిస్తూ ముస్లిం యువతను రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి అన్నారు. ఉర్దూ తో పాటు ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుపుతూ భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి రంగాల్లో అవకాశాలు దక్కేలా చర్యలు చేపడుతున్నామన్నారు. మైనారిటీల్లోని పేదలకు నిరుద్యోగులు సొంత వ్యాపారాలు నిర్వహించుకోవడానికి లక్ష రూపాయల ఉచిత గ్రాంటును అందచేయబోతున్నామని తెలిపారు. లక్షమంది అర్హులైన వారికి ఈ పథకాన్ని త్వరలోనే దశలవారీగా అమలు చేస్తామన్నారు. షాది ముబారక్ ద్వారా 9 ఏళ్లలో రెండున్నర లక్షల మంది పెళ్లిళ్లకు మొత్తం రూ. 2, 130 కోట్లు ప్రభుత్వం అందించింది అన్నారు.జహీరాబాద్ పట్టణం బిఆర్ఎస్ పాలనలో మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. జహీరాబాద్ లో హజ్ హౌజ్ ను షాదీఖానా లను నిర్మిస్తున్నామన్నారు. కబరస్థాన్ కోసం కూడా స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఫరీద్ గారి మరణం తర్వాత తన్వీర్ ను ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా వారికి తగు స్థానాన్ని సిఎం కేసీఆర్ గారు కల్పించారని తెలిపారు. గజ్వేల్, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్లను ముస్లింలకే కేటాయించారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లిం మైనారిటీ నాయకత్వాన్ని తగురీతిలో ప్రోత్సహిస్తూ అవకాశమున్న ప్రతిచోటా ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు.కర్నాటక మహారాష్ట్ర మణిపూర్ సహా దేశవ్యాప్తంగా హిందూ ముస్లింల నడుమ చిచ్చురేపుతూ బిజెపి ప్రభుత్వం శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తున్నదన్నారు. అదే తెలంగాణలో తొమ్మిదేండ్లల్లో వొక్కటంటే వొక్కటి చిన్న గొడవ కూడా కాకుండా సిఎం కేసీఆర్ పాలన కొనసాగుతున్నదన్నారు. హిందూ ముస్లిం బాయి బాయి అనే ప్రశాంత వాతావరణాన్ని తెలంగాణలో నెలకొన్నదని సిఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బడుగు బలహీన వర్గాలు మైనారిటీల సంక్షేమం కోసం కాకుండా ముందుగా ఆ పార్టీ నేతలు వారి కుర్చీలను కాపాడుకునేందుకు అధికారం కోసం పాకులాడుతుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని అదంతా వట్టి పగటి కలేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఎట్లా సాగుతున్నదో.. జహీరాబాద్ ను ఆనుకుని వున్న కర్ణాటక పరిస్థితులను పరిశీలిస్తే అర్థం అవుతుందన్నారు. అక్కడ కరెంటు పరిస్థితి దారుణంగా వున్నదనీ, 8 గంటలు కూడా కరెంటు రావట్లేదని తెలిపారు. అదే తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు నాణ్యమైన కరెంటు అందుబాటులో వుంటున్నదనీ.. తాగునీరు కోసం ఒకకనాడు జహీరాబాద్ ఎంతో గోస పడింది కానీ నేడు ప్రతి ఇంటికీ నల్లాతో నీల్లుందుతున్నాయని హరీశ్ రావు అన్నారు.

## సంపాదకీయం

# 25 దేశాలలో వాటర్ ఎమెర్జెన్సీ

ప్రపంచవ్యాప్తంగా నీటి ఎద్దడి పెరుగుతోంది. అనూహ్య స్థాయిలో జనాభా పెరగడం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వాతావరణ మార్పులు లాంటి కారణాలు పలు దేశాల్లో చుక్క నీరు కూడా దొరకని స్థితికి దిగజార్చాయి. వాటర్ మేనేజ్‌మెంట్‌లోనూ పలు దేశాలు వెనకబడుతున్నాయి. త్వరలోనే ప్రపంచమంతా నీటి కొరత సమస్య క్రమంగా విస్తరిస్తుందని నిపుణులు వార్నింగ్ ఇస్తున్నారు. అదే జరిగితే ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి అంతా వృథానే. చాలా విధాలుగా సమాజంపై ఈ సమస్య తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. వరల్డ్ రీసోర్సెస్ ఇనిస్టిట్యూట్‌కి చెందిన రిపోర్ట్ ప్రకారం...త్వరలోనే ప్రపంచం వాటర్ ఎమర్జెన్సీని ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే 25 దేశాల్లో ఈ పరిస్థితులు వచ్చేశాయని ఈ నివేదిక తేల్చి చెప్పింది. అంటే...ప్రపంచ జనాభాలో పావు వంతు మంది నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 400 కోట్ల మంది ప్రతి నెలా నీటి వనరులు లేక అవస్థలు పడుతున్నట్టు ఈ నివేదిక స్పష్టం చేసింది. 2050 నాటికి ఈ కొరత 60%కి పెరిగే ప్రమాదముంది. ఈ ప్రభావం జీడీపీపైనా పడనుంది. 2050 నాటికి నీటి ఎద్దడి కారణంగా..ప్రపంచవ్యాప్తంగా జీడీపీలో 31% మేర ప్రభావానికి గురి కానుంది. అంటే 70 లక్షల కోట్లు. భారత్, మెక్సికో, ఈజిప్ట్, టర్కీలో ఈ సమస్య తీవ్రంగా ఉండే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు ఎక్స్‌పర్ట్స్. ప్రస్తుతానికి తీవ్రంగా ప్రభావితమవుతున్న దేశాలలో బహ్రెయిన్, సిప్రస్, కువైట్, లెబనాన్, ఒమన్ ఉన్నాయి. ఈ దేశాల్లో కరవు ముంచుకొచ్చే ప్రమాదముంది. మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికాలో నీటి ఎద్దడి మరీ తీవ్రంగా ఉంది. అక్కడ దాదాపు 83% మంది ప్రజలు నీటి కొరతతో సతమతం అవుతున్నారు. సౌత్ ఆసియాలో 74% మంది అవస్థలు పడుతున్నారు."ఈ భూగ్రహంపై అత్యంత కీలకమై వనరు నీరు. కానీ మనం మాత్రం వాటిని జాగ్రత్తగా వాడుకోవడం లేదు. దాదాపు 10 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి. వాతావరణం మారుతోంది. అదే నీటి ఎద్దడి రూపంలో మన ముందు సవాలుగా నిలుచుంది. పదేళ్లలో ఏ మాత్రం ఉపశమన చర్యలు తీసుకోలేదు. అంతటా ఇదే సమస్య. ఈ సవాలుని అధిగమించడం అత్యవసరం. రాజకీయ నేతలు కట్టుబడి ఉంటే ఇప్పటికైనా మనం మేల్కోవచ్చు. విలువైన నీటి వనరులను కాపాడుకోవాలి. కొన్ని సంస్థలూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇందుకోసం ప్రయత్నించాలి"ఇటీవలే యునెస్కో ఓ విషయాన్ని వెల్లడించి భారతీయుల గుండెల్లో బాంబు పేల్చింది. మరో పాతికేళ్ల తర్వాత అంటే 2050 నాటికి భారతదేశం తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటుందని యునైటెడ్ నేషన్స్ వరల్డ్ వాటర్ డెవలప్ మెంట్ అనే నివేదికలో తెలిపింది. ఐరాస-2023 వాటర్ కాన్ఫరెన్స్‌కు ముందు విడుదల చేసిన యునైటెడ్ నేషన్స్ వరల్డ్ వాటర్ డెవలప్‌మెంట్ రిపోర్ట్ 2023లో నీటి కొరత విషయం వెల్లడైంది. ప్రపంచంలో నీటి సంక్షోభాన్ని నిరోధించడానికి బలమైన అంతర్జాతీయ యంత్రాంగాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రీ అజౌలే చెప్పారు. నీటి ఒత్తిడిలో నివసిస్తున్న వారిలో 80శాతం మంది ఆసియాలో నివసిస్తున్నారని చెప్పారు.ముఖ్యంగా, ఈశాన్య చైనా, అలాగే భారతదేశం, పాకిస్తాన్ దేశాల్లో నీటిఎద్దడి తప్పదని పేర్కొన్నారు. నీరు మన ఉమ్మడి భవిష్యత్తు. దానిని సమంగా పంచుకోవడానికి, స్థిరంగా నిర్వహించడానికి కలిసి పనిచేయడం చాలా అవసరం. ఈ సమస్యను పరిష్కరించుకోకుంటే కచ్చితంగా ప్రపంచ సంక్షోభం తలెత్తుతుందని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మందికి సురక్షితమైన తాగునీరు లేదని, 3.6 బిలియన్ల మందికి సురక్షితమైన పారిశుధ్యం అందుబాటులో లేదని నివేదిక తెలిపింది. 'మానవాళికి జీవనాధారం నీరు అని, ప్రజల మనుగడకు ఇది చాలా ముఖ్యమైంది అని గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు.అందరికీ స్వచ్ఛమైన నీరు అందించాలనేది ముఖ్యమైన అడుగు అని చెప్పారు. మనం దీనిని పరిష్కరించకపోతే, ఖచ్చితంగా ప్రపంచ సంక్షోభం ఏర్పడుతుంది అని హెచ్చరించారు. నీరు మానవాళికి జీవనాధారం. ఇది మనుగడకు చాలా ముఖ్యమైనది, ప్రజల ఆరోగ్యం, స్థితిస్థాపకత, అభివృద్ధి, శ్రేయస్సుకు మద్దతు ఇస్తుంది. మానవత్వం గుడ్డిగా ప్రమాదకరమైన మార్గంలో ప్రయాణిస్తోంది. పిశాచమైన అధిక వినియోగం, అధిక అభివృద్ధి, నిలకడలేని నీటి వినియోగం, కాలుష్యం, తనిఖీచేయని గ్లోబల్ వార్మింగ్ మానవాళి జీవనాధారాన్ని చుక్కల వారీగా హరిస్తున్నాయని ఈ నివేదిక మనకు గుర్తుచేస్తుందని గుటెర్రెస్ చెప్పారు.ప్రపంచ జనాభాలో 26 శాతం మందికి శుద్ధమైన తాగునీరు అందడం లేదని, 46 శాతం మందికి కనీస పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో లేవని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోని ప్రజలందరికీ 2023 నాటికల్లా శుద్ధమైన తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు అందాలని ఐరాస పెట్టుకొన్న లక్ష్యానికి చాలా దూరంలో ఉన్నామని యూఎన్ వరల్డ్ వాటర్ డెవలప్‌మెంట్ రిపోర్టు-2023లో పేర్కొన్నది. లక్ష్యాలను చేరుకొనేందుకు ఏడాదికి 600 బిలియన్ నుంచి ఒక ట్రిలియర్ డాలర్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని నివేదిక ఎడిటర్ ఇన్ చీఫ్ రిచర్డ్ కాన్నర్ తెలిపారు. గత 40 ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా నీటి వినియోగం ఏడాదికి దాదాపు ఒక శాతం వరకు పెరుగుతున్నదని పేర్కొన్నారు.ప్రపంచ పట్టణ జనాభా రోజురోజుకూ పెరుగుతుండడంతో.. 2016నో దాదాపు 90 కోట్ల మంది ప్రజలు నీట సమస్యను ఎదుర్కొన్నట్లు గుర్తించారు. అప్పటి నుంచి ఈ సంఖ్య పెరుగుతూనే వస్తుందట.ఇలాగే పెరుగుతూ వెళ్తే 2050 నాటికి ఈ సంఖ్య 170 కోట్ల నుంచి 240 కోట్ల వరకు చేరుకుంటుందని యునెస్కో అంచనా వేసింది. దీని వల్ల భారత్ తీవ్రంగా నీటి ప్రభావాన్ని చవిచూస్తుందని వెల్లడించింది.

## కాంగ్రెస్ అభ్యర్థుల దరాఖాస్తుల విక్రయం షురూ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే కాంగ్రెస్ అభ్యర్థుల కోసం అప్లికేషన్స్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి, మధుయాష్కీ, అంజన్ కుమార్ యాదవ్, ఇతర నేతలు శుక్రవారం గాంధీ భవన్ లో ప్రారంభించారు. తరువాత రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టీ అభ్యర్థులకు రూ.25వేలు, సాధారణ అభ్యర్థులకు రూ.50వేలుగా దరఖాస్తు రుసుము నిర్ణయించారు. దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదు. ఈరోజు నుంచి దరఖాస్తుల కార్యక్రమం మొదలైందని అన్నారు. ఈ నెల 25 వరకు దరఖాస్తులు తీసుకుంటారు.

ఎలక్షన్ కమిటీ, స్క్రీనింగ్ కమిటీ వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుంది. పార్టీకి వారు చేసిన సేవలు, సర్వేలు, గెలుపు ప్రాతిపదికన అభ్యర్థుల నివేదిక తయారు చేస్తారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ నిర్ధారించాకే అభ్యర్థులను ఫైనల్ చేస్తారు. అప్పటివరకు తామే అభ్యర్థులమంటూ ఎవరైనా చర్చించుకున్నా.. అవి ఊహాగానాలే అవుతాయని అన్నారు. అభ్యర్థులు ఫైనల్ అయినట్లు మీడియాలో వచ్చే కథనాలు నమ్మొద్దు. గతంలో హామీ ఇచ్చారని జరిగే ఊహాగానాలకు ఫుల్ స్టాప్ పెట్టండి. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే పార్టీ నేతలెవరైనా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని అన్నారు.

# పాపన్న గౌడ్ నేటి యువతకు ఆదర్శం

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** నిజాం సైన్యాన్ని ఎదిరించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన వీరత్వం నేటి యువతకు ఆదర్శమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు..జగిత్యాల జిల్లా లోని ఎండపల్లి మండల కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరైపాపన్న గౌడ్ చిత్ర పటానికి మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సబ్బండ వర్ణాల సంక్షేమానికి పోరాడిన సర్వాయి పాపన్న జయంతి ని అధికారికంగా నిర్వహించాలని గత 30 సంవత్స రాలుగా బహు జనులు పోరాడుతున్నారు. కానీ, సమైక్య పాలనలో పాపన్న జయంతి ఉత్సవాలను అధి కారికంగా నిర్వహించేందుకు నాటి పాలకులకు మనసు రాలేదని విమర్శించారు.కానీ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు.అందులో భాగంగా 18 న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధి కారికంగా ఘనంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గౌడ సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పాపన్న గౌడ్ సేవలను త్యాగాలను స్మరించుకోవాలిసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ ఆ దిశగా వివిధ కుల సంఘం నాయకులు నడవాలని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాసర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ,గ్రంథాలయ చైర్మన్ జి.చంద్రశేఖర్ గౌడ్, సంబంధిత కుల సంఘ నాయకులు జ్యోతి ప్రజ్వలన గావించి ఆనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వపరంగా ఇంత ఘనంగా నిర్వహి ంచుకోవడం శుభపరిణామం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతం గర్వించదగ్గ వీరులు ,ఎవరైతే సమాజానికి సేవ చేసారో వాళ్లని గుర్తించిన ఏకైక వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారే అని కొనియాడారు.సర్వాయి పాపన్న గౌడ్ విరోచితంగా పోరాడి విప్లవాలు చేశారని, ఆత్మగౌరవం కోసం వారి ప్రాణాలను సైతం అర్పించిన వ్యక్తి అయితే, అలాంటి ఉద్యమ నాయకుడే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం వల్ల ఈ కార్యక్రమాలన్నీ అధికార గా జరుగు తున్నాయని చెప్పుకోవచ్చు అనడంలో సందేహం లేదని అన్నారు..గతంలో ఏనాడు కూడా ఈ స్థాయిలో ఆదివాసి బిడ్డ కొమరం భీమ్ గాని బంజారా నాయకుడు సేవాలాల్ గాని ,కొండ లక్ష్మణ్ బాపూజీ, కాలోజి నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్, వీరందరినీ స్మరించుకుంటూ పెద్ద ఎత్తున కార్య క్రమాలు నిర్వహించడం ఇందులో అధికారులు కుల సంఘ నాయకులు భాగస్వామ్యం కావడం సంతో షించదగ్గ విషయమని చెప్పారు.అన్ని వర్గాల వారిని కలిసి ఉండాలని ఆలోచనతో ఈ కార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కిలా షాపూర్ లో ఏ కోటన యితే పాలించారో ఆ కోటకి మన ముఖ్యమంత్రి 01 కోటి రూపాయలు కేటాయించి మరమ్మత్తులు చేపట్టడం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర ఆనవాళ్లను గుర్తుంచుకునే విధంగా సమాజానికి తెలియజెప్పడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆనంతరంజిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ మాట్లాడుతూమూడు శతాబ్దాల క్రితం బహుజన రాజ్యాధికారం కావాలని పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని, మొగలాయిల దౌర్జన్యాన్ని వెట్టి చాకిరి రాచరిక పాలన వ్యవస్థనుండి బహుజన బిడ్డలకు ఆర్థిక సమానత్వం కల్పించాలని కత్తి పట్టిన యోధుడు ధీరత్వం ఉన్న వ్యక్తి సర్దార్ పాపన్న అని తెలిపారు.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్ని కులాలను గౌరవించుకుంటూ వారి ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఆనంత రంజిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ బహుజనులు ఏకమైతే సాధించలేనిది ఏమీ లేదని అనే నినాదంతో సర్దార్ పాపన్న గౌడ్ నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు

# నూతన పంచాయతీరాజ్ చట్టంతో పల్లెల వికాసం

**- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**
**గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు నియామక ఉత్తర్వులు అందజేత**

**నిజామాబాద్ -ప్రభాత సూర్యుడు :** నూతన పంచాయతీరాజ్ చట్టం అమలుతో తెలంగాణ పల్లెలన్నీ వికాసాన్ని సంతరించుకుంటున్నాయని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజ కవర్గంలోని 60 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన నియామక ఉత్తర్వులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం మోర్తాడ్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో చేపట్టిన మార్పులతో తెలంగాణ పల్లెలు సర్వతో ముఖాభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీలను వికేంద్రీకరిస్తూ జవాబు దారీతనం పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమిం చిందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశిస్తూ తెచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టంతో గ్రామాలన్నీ వికాసాన్ని సంతరించుకొని యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తున్నాయని అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం పెరిగి, ఇంటింటికి తడి పొడి చెత్త సేకరణ, కంపోస్టు షెడ్లు వంటి వసతులు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. గడిచిన యాభై సంవత్సరాలలో జరగని అభివృద్ధి, నూతన పంచాయ తీరాజ్ చట్టంతో అతి స్వల్ప కాలంలోనే సాధ్య పడిందని మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణకు వరించిన అవార్డులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. సమగ్ర ప్రగతి, సదుపాయాల కల్పన కొలమానంగా కేంద్రం దేశ వ్యాప్తంగా 20 ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేయగా, అందులో 19 అవార్డులు తెలంగాణకే వరించాయని వివరి ంచారు. వీటిలో నిజామాబాద్ జిల్లాలో ఐదు గ్రామ పంచాయతీలు, బాల్కొండ నియోజకవర్గంలోని ఒక గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ జీపీగా గుర్తింపు లభించడం జరిగిందన్నారు. ఈ విషయమై నీతి ఆయోగ్ లో సైతం చర్చ జరిగిందన్నారు. తెలంగాణలో నూతన పంచాయతీరాజ్ చట్టం అమలుతోనే పల్లెలు ప్రగతి దిశగా పయనిస్తూ అన్ని విధాలుగా అభివృద్ధిని



సంతరించుకుంటున్నాయని స్వయంగా నీతి ఆయోగ్ వెల్లడించడం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా దక్షతకు తార్కాణం అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పంచాయతీ కార్యదర్శుల కృషి, పట్టుదలతోనే పల్లెల వికాసం సాధ్యపడిందని, ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో తోడ్పా టును అందించారని అభినందించారు. ప్రస్తుతం నాలుగేళ్ళ సర్వీస్ ను పూర్తి చేసుకున్న జూని యర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తూ, గ్రేడ్-4 పంచాయతీ కార్య దర్శులుగా నియమించిన నేపథ్యంలో పల్లెల అభ్యున్నతి కోసం మరింత అంకిత భావంతో పని చేయాలని సూచి ంచారు. నిస్వార్థంతో, నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తే, మంచి గుర్తింపు లభించడమే కాకుండా ఎంతో సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, జెడ్పిటిసి రవి, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, డీఎల్పీఓ శ్రీనివాస్, సర్పంచ్ భోగ ధరణి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వేరియంట్‌ను గుర్తించిన

# అమెరికా వ్యాధి నియంత్రణ కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

కుంటున్నారు. దీంతో ప్రజలు సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో కరోనా కొత్త వేరియంట్లు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే ఈజీ. 5 వేరియంట్ అమెరికా, బ్రిటన్ సహా పలు దేశాల్లో వెలుగులోకి రాగా.. తాజాగా అమెరికాలో మరోకొత్త వేరియంట్‌ను అధికారులు గుర్తించారు.కొవిడ్ 19కి చెందిన అత్యంత పరివర్తన చెందిన కొత్త వేరియంట్‌ను గుర్తించినట్లు అమెరికాకు చెందిన వ్యాధి నియంత్రణ కేంద్రం తెలిపింది. ఈ వేరియంట్‌కు బీఏ.2.86 (ఃం.2.86)గా పేరు పెట్టినట్లు పేర్కొంది. ఈ కొత్త వేరియంట్ అమెరికాతోపాటు ఇజ్రాయెల్, డెన్మార్క్ దేశాల్లో కూడా వెలుగులోకి వచ్చినట్లు తెలిపింది.కొవిడ్-19కి చెందిన కొత్త వేరియంట్‌ను కనుగొన్నాం. దీనికి బీఏ.2.86 అని పేరు పెట్టాం. ఈ కొత్త వైరస్ యునైటెడ్ స్టేట్స్, డెన్మార్క్, ఇజ్రాయెల్‌లో కనుగొనబడింది. కొత్త వేరియంట్‌కు చెందిన పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నాం' అని అమెరికా వ్యాధి నియంత్రణ కేంద్రం తెలిపింది. మరోవైపు కొత్త వేరియంట్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊటా) కూడా స్పందించింది. బీఏ.2.86 అధిక సంఖ్యలో ఉత్పరివర్తనలు కలిగి ఉన్నందున దానిని 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్' గా పేర్కొన్నట్లు తెలిపింది. ఈ రకానికి చెందిన సీక్వెన్స్‌లు కొన్ని దేశాల్లో వెలుగు చూసినట్లు వెల్లడించింది. బప్రపంచ ఆరోగ్య సంస్థ డేటా ప్రకారం.. కొవిడ్-19 (అనీలతిట-19)కి కారణమయ్యే వైరస్ తో సహా అన్ని వైరస్‌లు కాలక్రమేణా మారుతూ ఉంటాయి. అయితే, ఆ మార్పులు వైరస్ లక్షణాలపై ఎలాంటి ప్రభావం చూపవు. అయినప్పటికీ, వైరస్ ఎంత వేగంగా వ్యాప్తి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులోని సదాశివ ఎంక్లేవ్ లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, కమిషనర్ రవీందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బుర్ర అనురాధ సురేష్ లతో కలిసి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు అశోక్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీహరి కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

- అబ్దుల్లాపూర్ మెట్, ప్రభాత సూర్యుడు

### కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు

## నిత్యవసర సరుకుల పంపిణీ




**అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలోని కుష్టి వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు షేర్ ద విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డిలు పాల్గొని కుష్టి వ్యాధి సోకిన 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారిన పడిన రోగులకు ఇలాంటి సంస్థలు చేయూతను అందించడం సంతోషకరమని, ఇంకా మరెన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహరించిన సొసైటీ అఫ్ లెప్రసీ ఎఫెక్ట్ పర్సన్స్ సంస్థకు షేర్ ద విజన్ సంస్థ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేర్ ద విజన్ ప్రెసిడెంట్ నారాయణ, ట్రెజరర్ పాల్ సద్గుణ రావు, సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్హులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

**మేడ్చల్ – ప్రభాత సూర్యుడు:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికులకు,అర్హులైన నిరుపేదలకు, మహిళలకు ఇవ్వాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన డబుల్ బెడ్ రూములకై 48 గంటల నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నార సంవత్సరాల తెలంగాణ పాలనలో ఇదిగో డబుల్ బెడ్ రూమ్ అదిగో డబుల్ బెడ్ రూమ్ అంటూ మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటూ ఓట్లు దండు కుంటున్నారు తప్పా ఏ ఒక్క నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు అందలేదు.నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఉప్పల్ నియోజకవర్గంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు పేద ప్రజలకు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు కూడా లంచాలు తీసుకొని స్థానికులకు ఇవ్వడం లేదు అని మండిపడ్డారు.ఈ నిరసన ధర్నా లో బీజేపీ నాయకులు ,మహిళలు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నోముల భగత్ కు జయవీర్ రెడ్డి సవాల్

**నల్గొండ – ప్రభాత సూర్యుడు:** నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పై ఫైరయ్యారు కాంగ్రెస్ యువనేత కుందూరు జయవీర్ రెడ్డి. కాంగ్రెస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ ఒక్కటైనా ఇచ్చారా..? అని ప్రశ్నించిన నోముల భగత్ కు జయవీర్ రెడ్డి సవాల్ చేశారు. దమ్ముంటే హాలియా సెంటర్ కు చర్చకు రావాలని. జానారెడ్డి హయాంలో ఎన్ని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామో లెక్కలతో వివరిస్తామని హాట్ కామెంట్స్ చేసారు. హాలియాలో విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టడంపై ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు జయవీర్ రెడ్డి. హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో భోజనం చేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :**

ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి 37 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు సమస్యలు తలెత్తడానికి గల కారణాలు తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖిలాలో మంగళవారం జరగబోవు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల ద్వారా వారి కేటాయించిన విధులను క్రమశిక్షణగా పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.. ఉదయం 10 గంటలకు సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఉంటుందని అధికారులు హాజరు కావాలన్నారు..అనంతరం ఖిల్లాలో జరగబోవు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ జెండా ఆవిష్కరణతో పోలీసు గౌరవ వందనం అభివృద్ధి కార్యక్రమాలు సంక్షిప్త సమాచారం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు వివిధ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.

# రెండవ ఏఎన్ఎం లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**- సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు:**




కొన్ని సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎం లను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఆమనగంటి వెంకన్నల ఆధ్వర్యం లో అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున కాంట్రాక్టు పద్ధతిలో గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయకుండా, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, నూతన నోటిఫికేషన్ వేయడం హేయమైన చర్య అని అన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరుగుతూ విధులు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత కాంట్రాక్టు విధానం వినకూడదని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్, కాంట్రాక్టు ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయకుండా కొత్త నోటిఫికేషన్లు వేయడం అత్యంత బాధాకరమైన చర్య అని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగస్తుల న్యాయమైన కోరికలను తీర్చే వరకు ఏఐటియుసి వారికి అండగా ఉంటుందని తెలిపారు. గత మూడు రోజులుగా కలెక్టర్ కార్యా లయం ముందు నిరసనలు తెలుపుతున్నామని, ఇందులో భాగంగా అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ మేరకు అధికారులకు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో కేతరాజు నం ^సింహ, ధూపం నిరంజన్, దూల రాములు, నారాయణరెడ్డి, బిక్షం నాయక్, లాలప్ప, మహేష్, శంకర్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుక్రవారం జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ లో ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు...వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సం దర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్య వేక్షించారు. ఆనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అంది ంచేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వి నియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయో




గపడతాయని అన్నారు. అదేవిధంగా ఏమైనా అల్లర్లు సంభవించినప్పుడు అల్లరి మూకలను చేదం ^గోటడనికి వజ్ర వెహికల్ ని ఉపయోగించే విధానాన్ని వజ్రా వెహికల్ ఉపయోగించి అల్లరి మూకలు చదరగొట్టడాన్ని కి సంబంధించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతి భద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ శిక్షణలో డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, రవిం ద్రకుమర్, రఘు చందర్,ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ రామక్రిష్ణ, వేణు సి.ఐలు ,ఎస్.ఐ లు రిజర్వు ఎస్సైలు సివిల్, ఏ.ఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ నేత లక్ష్మీరాజం

# కేసులో అసలైన దోషులను గుర్తించాలి

**కోరుట్ల –ప్రభాత సూర్యుడు:** పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నేత పోగుల లక్ష్మీ రాజం హత్య కేసులో అసలైన దోషులను గుర్తించడానికి ఈ కేసు సిబిఐ కి అప్పగించాలని కోరుతూముదిరాజ్ మహాసభ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణంలో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ రోడ్డు పెద్దమ్మ దేవాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ గా వెళ్లికార్గిల్ చౌక్ వద్ద వేల సంఖ్యలో ముదిరాజ్ సంఘం సభ్యులతో కలసి ధర్నా నిర్వహించారు.లక్ష్మీ రాజం ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటూ నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లక్ష్మీరాజం హత్య కేసులో సుపారి తీసుకుని హత్య చేశారని, సుపారీ ఇచ్చింది ఎవరో కనిపెట్టాలని, అసలైన దోషులను గుర్తించేందుకు కేసును సిబిఐ కి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.హత్య కేసు కు కారణమైన అసలైన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించే వరకు తమ పోరాటం ఆగదన్నారు.ఆనంతరం లక్ష్మీరాజం భార్య 9వ వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి మాట్లాడుతూసుపారీ తీసుకుని తన భర్తకుహత్య చేశారని, హత్య వెనక ఇంకా చాలామంది ఉన్నారని వారిని బయటకు తీయాలని ఈ కేసును



సీబీఐ కి అప్పగించాలని తనకు న్యాయం జరిగేంతవరకు ముదిరాజ్ మహాసభ నాయకులు తోడుంటానని చెప్పడం నా వెన్నంటి ఉన్న నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులు, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ లో అసలైన నిందితులను గుర్తించి శిక్షించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల మల్లేశం, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నీలం పెద్దలు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కోడి అనంతయ్య, ఉపాధ్యక్షులు బల్ల పోచయ్య, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు న్యాయవాది వెలుముల రాంబాబు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు జంగిలి రాజేష్, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు పండగ బాలు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఉరుమడ్ల చరణ్, కోరుట్ల మండల అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, పీసరి అశోక్, కుమార్, అశోక్ తుపాకుల బాజన్న రేండ్ల రమేష్ ,కలల భూమ సాయిలు ఎడ్ల రమేష్, కోరుట్ల మండల పట్టణ సంఘాల అధ్యక్షులు మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తదితరులున్నారు.

## బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ల డీఎన్ఏ ఒకటే

**యాదాద్రి – ప్రభాత సూర్యుడు:**

యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ లో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి బీజేపీ నేతలు స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి మాట్లడుతూ తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రజాధనాన్ని కొల్లగొట్టింది. రైతుల్ని కోర్టుల చుట్టూ తిరిగేలా చేస్తోంది. గ్రామకంఠం భూములతోసహా దళితులకు ఇచ్చిన భూముల్ని బీఆర్ఎస్ నేతలు ఆక్రమించారు. లిక్కర్ షాపుల్ని ఆరు నెలల ముందే వేలం వేస్తున్నారు. ప్రతీ గ్రామంలోని బెల్టు షాపుల్లో మద్యం ఏరులై పారుతోంది. కేసీఆర్ కుటుంబ పాలనను తరిమికొట్టి.. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

రైతు రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ పంపిణీ బీజేపీ పోరాట ఫలితమే. కేంద్రంలో మోదీ సారధ్యంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుంది.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. ఢిల్లీలో కీలకపాత్ర పోషిస్తామని కేసీఆర్ కలలు కంటున్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ డీఎన్ఏ ఒకటే. ఏ పార్టీ అధికారంలో ఉంటే.. మజ్లిస్ పార్టీ వారి పంచెన చేరి దోపిడి చేస్తోందని ఆరోపించారు.

### మోర్తాడ్‌లో డబుల్ రూం ఇళ్ల సముదాయాన్ని

## ప్రారంభించిన మంత్రి వేముల

**నిజామాబాద్– ప్రభాత సూర్యుడు:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ లో డబుల్ బెడ్ రూం ఇళ్ళ సముదాయాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. సముదాయానికి కేసీఆర్ కాలనీ గా నామకరణం చేసారు. ఈ సందర్భంగా మంత్రి వేములకు గ్రామస్తులఉ బ్రహ్మ రథం పట్టారు. పూల వర్షం తో మంత్రికి లబ్ధి దారుల కుటుంబాలు స్వాగతం పలికాయి. 155 మంది లబ్ధి దారులకు మంజూరు పత్రాలు మంత్రి అందజేసారు. మంత్రి వేముల మాట్లాడుతూ డబుల్ లబ్ధి దారుల ఎంపిక ఎంతో పారదర్శకంగా చేపట్టినా..కేవలం గైడ్ లైన్స్ ప్రకారం అర్హులని ఎంపిక చేశాము. మోర్తాడ్ లో 15 కోట్ల నిధులతో 224 ఇండ్లు కట్టించాం. ప్రస్తుతం 155 మంది లబ్ధి దారులకు అందించాం. మిగితా ఇళ్లను రెండవ విడత లో అర్హులకు త్వరలో మంజూరు చేస్తాం. పేదవారి స్వంతింటి కల నిజం చేసేందుకు మరో పథకం గృహ లక్ష్మి కి కూడా సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. 120 మంది లబ్ధి దారులకు మోర్తాడ్ లో గృహలక్ష్మి మంజూరు అయింది. బి అర్ ఎస్ పాలన లో పేదవారికే ప్రాధాన్యత ఉంటది..పైరవీలకు కాదని అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215